# సీఎం కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి

- జనగామ అభివృద్ధి పల్లాతోనే సాధ్యం
- మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య
- అభివృద్ధికి పట్టం కట్టండి
- బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- గ్రామాల్లో జోరుగా ప్రచారం



నరెట : మల్కపేట ప్రచారంలో పాల్గొన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మంత్రి సత్యవతి రాథోడ్



వెల్దండ ప్రచారంలో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే రాజయ్య

నర్మెట, నవంబర్ 13 : సీఎం కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని, తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరుతూ సోమవారం మండలంలోని మల్కపేట, హన్మంతాపూర్, బొమ్మకూర్, అమ్మాపురం, వెల్దండ, కన్నెబోయినగూడెం గ్రామాల్లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో ప్రజలు పెద్ద ఎత్తున మంగళహారతులు, డప్పుచప్పుళ్లతో పల్లాకు స్వాగతం పలికారు. మల్కపేట, హన్మంతాపూర్, బొమ్మకూర్ గ్రామాల్లో మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి మాట్లాడుతూ గిరిజన తండాలు, గూడెంలు గత పాలకులు పట్టించుకోలేదన్నారు. 60 ఏండ్ల పాలనలో తండాల్లో తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం గిరిజన బిడ్డలు వెళ్లాల్సి వచ్చేదని గుర్తు చేశారు. నేడు కేసీఆర్ సారథ్యంతో ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీరు వస్తుందన్నారు. సాగునీటి కోసం జనగామ ప్రాంతంలో అనేక రిజర్వాయర్లు నిర్మించారని, ఎక్కువ మొత్తంలో నర్మెట మండలంలోనే ఉన్నాయని వాటికి గోదావరి జలాలను అందిస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. 'మన తండా.. మన రాజ్యం' అనే నినాదాన్ని సీఎం కేసీఆర్ లంబాడీల కలను నిజం చేశారని తెలిపారు. ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్న నాయకుడు కేసీఆర్ అని అన్నారు. జనగామ నియోజకవర్గంతోపాటు జిల్లా అభివృద్ధికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎంతో తోడ్పాటు అందిస్తారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. జనగామ నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో తాను మీ ముందుకొచ్చానని, తనను అక్కున చేర్చుకోవాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయన్నారు. అరవై ఏండ్లు అధికారంలో ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీలేదని, కేవలం పదేండ్లలో సీఎం కేసీఆర్ తెలంగాణను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి చూపించారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మండల శ్రీరాములు, గద్దల నర్సింగరావు, ఎంపీపీ గోవర్ధన్, జడ్పీటీసీ శ్రీనివాస్, నర్మెట తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు బానోత్ రజితారవీందర్, పండుగ విజయానర్సయ్య, బానోత్ శంకర్‌నాయక్, నర్ర వెంకటరమణారెడ్డి, కంతి హేమలతారాజలింగం, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, ఎంపీటీసీలు, అన్ని గ్రామ అధ్యక్షులు బానోత్ రమేశ్, చల్ల అంజయ్య, బైరగోని రవీందర్, పుట్ట కృష్ణంరాజు, ఉచ్చెంతల లక్ష్మీనారాయణ, నాయకులు నీరేటి సుధాకర్, కున్సోత్ జయరాం, బెడుదం సుధాకర్, చేర్యాల సత్యనారాయణ, గుడికందుల నరహరి, గదపురం శశి, ఎలబోయిన నరేశ్, పిట్టల రాజు పాల్గొన్నారు.



పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న తోర్నాల కాంగ్రెస్ నాయకులు

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 13 : ధూళిమిట్ట మండలం తోర్నాల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ ముఖ్యనాయకులు ఆదివారం జనగామ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు వగలబోయిన మల్లయ్య, కొమురెల్లి, మురళి, పరశురాములు, రాజు, మహేందర్, శ్రీను, రమేశ్, సురేశ్, నరేశ్, రాకేశ్, అజయ్‌కు గులాబీ కండువా కప్పి స్వాగతించారు. కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు యాదగిరి, నాయకులు భిక్షపతి, గోనెపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

**మర్మాములలో..**

మద్దూరు మండలం మర్మాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు కట్ట లింగంతోపాటు పలువురు నాయకులు సోమవారం వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం, సర్పంచ్ సుందరగిరి స్రవంతీపరశురాములుగౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ జిలానీ, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్, నాయకులు పీవీ నర్సింహారెడ్డి, కూరెళ్ల భిక్షపతి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



ఐనాపూర్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న వైస్ ఎంపీపీ రాజేందర్‌రెడ్డి

కొమురవెల్లి, నవంబర్ 13 : తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ సోమవారం బీఆర్ఎస్ నాయకులు కొమురవెల్లి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఐనాపూర్‌లో వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతుందని, మరోసారి అభివృద్ధికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సంక్షేమ పథకం అందని ఇల్లు లేదు

**పల్లా అనురాగ్‌రెడ్డి**

చేర్యాల, నవంబర్ 13 : తెలంగాణలో హనుమంతుడి గుడి లేని గ్రామం లేదు, సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కుమారుడు పల్లా అనురాగ్‌రెడ్డి అన్నారు. సోమవారం చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 3,8వ వార్డుల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పల్లాను ప్రజలు ఆదరించాలని, నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కంకణబద్ధుడిగా పని చేస్తాడని తెలిపారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, కౌన్సిలర్లు పచ్చిమడ్ల సతీశ్‌గౌడ్, నాయకులు పల్లా రత్నాకర్‌రెడ్డి, బబ్లూ, రాజేందర్ పాల్గొన్నారు.



చేర్యాల మున్సిపాలిటీలో ప్రచారం చేస్తున్న పల్లా అనురాగ్‌రెడ్డి



చేర్యాలలో బీఆర్ఎస్ ప్రచారం



మద్దూరు : కమలాయపల్లిలో ప్రచారం

# 'అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి'

చేర్యాల, నవంబర్ 13 : చేర్యాల పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాం, బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరుతూ సోమవారం మున్సిపాలిటీలోని వివిధ వార్డులు, గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, వార్డు ఇన్‌చార్జిలు, కౌన్సిలర్లు విస్తృత ప్రచారం చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్, విజయ్, శ్రీనివాస్, ప్రసాద్, యాదగిరి పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం**

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 13 : మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లో బీఆర్ఎస్ జనగామ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మద్దతుగా సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి, కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ధూళిమిట్టలో సర్పంచ్ దుబ్బుడు దీపికావేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కమలాయపల్లిలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.



ధూళిమిట్ట మండల కేంద్రంలో ప్రచారం

# పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆదరించాలి



చేర్యాలలో ప్రచారం చేస్తున్న పల్లా నీలిమా

చేర్యాల, నవంబర్ 13 : ఎన్నికల్లో బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆదరించాలని ఆయన సతీమణి పల్లా నీలిమా ప్రజలను కోరారు. చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 5,6 వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డితో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. పల్లాకు ఎందుకు ఓటు వేయాలో ఆయన విజయంతో కలిగే ప్రయోజనాలు, సేవల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం నీలిమా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టడంతో వారిలో ఆత్మస్థైర్యం పెరిగిందని, దీంతో మహిళలు అన్నిరంగాల్లో దూసుకుపోతున్నారని తెలిపారు. అన్నివర్గాలు కారు గుర్తుకు ఓటు వేసి పల్లాను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నరేందర్, కనకమ్మాయాదగిరి, రైతుబంధు సమితి మండల కో-ఆర్డినేటర్ రంజితాకృష్ణమూర్తి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పార్వతి, మాజీ సర్పంచ్ అరుణ, పట్టణ మాజీ అధ్యక్షురాలు పచ్చిమడ్ల మానస, నిమ్మ సుప్రజ, నాయకులు కోరండ్ల రాజు, కాశెట్టి బాగయ్య, యూత్ ప్రధాన కార్యదర్శి పచ్చిమడ్ల సాయికిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



**బీఆర్ఎస్‌కు జైకొట్టిన తొలిదశ ఉద్యమకారుడు**

చేర్యాల, నవంబర్ 13 : తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు మద్దూరు లక్ష్మయ్య బీఆర్ఎస్‌కు జైకొట్టారు. సోమవారం పట్టణంలోని 9వ వార్డులో ఇన్‌చార్జి మంచాల కొండయ్యతోపాటు బీఆర్ఎస్ నాయకులు తొలి దశ ఉద్యమకారుడు లక్ష్మయ్య ఇంటికి వెళ్లి ఓటు అడిగారు.


**IN THE COURT OF THE HON'BLE PRINICIPAL JUNIOR CIVIL JUDGE AT JANGAON**

I.A.No.910 OF 2023
IN
O.S.No. 363 OF 2020

Between:-
Ande Kishtaiah(died) per Lrs & others
...Petitioners/Plaintiff
AND
Ande Srinivas & Others
...Respondents/Defendants

To

**NOTICE**

Pabba Rama Krishna S/o.Shiva Lingam Aged: 40years, Occ: Business, R/o. H.No: 2-49, Munigadapa Village, Jagadevpur Mandal, Siddipet District -5020312.
...Respondent No.4

Please take notice that the above named Petitioner/Plaintiff has filed the above suit for cancellation of GiftDeed and plaintiff has field implead petition against you and others and said Suit/I.A. is posted on 23/11/2023 for your appearance therefore you are here by called upon to appear either in person or an advocate in above said suit before The Hon'ble Principal Junior Civil Judge Court at Jangaon on 23/11/2023 at 10:30A.M. failing which the suit will be decided on merits in your absence.

Date: 13-11-2023

// BY ORDER OF THE HON'BLE COURT //

Sd/- **K. SREEDEVI**
Advocate & Associates
H.No:5-10/1/84, Road No:3,
Bhaarath Nagar Colony, Ameenpur,
Sanga Reddy Dist. Ph.No:9618548889.